# కీర్తన 109

ప్రధానగాయకునికి దావీదు కీర్తన

నా స్తుతికి కారణభూతుడవగు దేవా, మౌనముగా ఉండకుము
2 నన్ను చెరపవలెనని భక్తిహీనులు తమ నోరు; కపటముగల తమ నోరు తెరచియున్నారు
వారు నామీద అబద్ధములు చెప్పుకొనుచున్నారు
3 నన్ను చుట్టుకొని నా మీద ద్వేషపు మాటలాడుచున్నారు; నిర్నిమిత్తముగా నాతో పోరాడుచున్నారు
4 నేను చూపిన ప్రేమకు ప్రతిగా వారు నామీద పగపట్టియున్నారు; అయితే నేను మానక ప్రార్థన
చేయుచున్నాను.
5 నేను చేసిన మేలునకు ప్రతిగా కీడు చేయుచూన్నరు; నేను చూపిన ప్రేమకు ప్రతిగా నామీద
ద్వేషముంచుచున్నారు
6 వానిమీద భక్తిహీనుని అధికారిగా నుంచుము. అపవాది వాని కుడిప్రక్కను నిలుచునుగాక
7 వాడు విమర్శలోనికి తేబడునప్పుడు దోషియని తీర్పునొందునుగాక. వాని ప్రార్థన పాపమగును గాక
8 వాని జీవితదినములు కొద్దివగును గాక; వాని ఉద్యోగమును వేరొకడు తీసికొనును గాక.
9 వాని బిడ్డలు తండ్రిలేనివారవుదురు గాక; వాని భార్య విధవరాలగును గాక
10 వాని బిడ్డలు దేశద్రిమ్మరలై భిక్షమెత్తుదురు గాక; పాడుపడిన తమ యిండ్లకు దూరముగా జీవనము
వెదకుదురు గాక
11 వాని ఆస్తి అంతయు అప్పులవారు ఆక్రమించుకొందురు గాక. వాని కష్టార్జితములు పరులు దోచుకొందురుగాక
12 వానికి కృప చూపువారు లేకపోదురు గాక; తండ్రిలేని వాని బిడ్డలకు దయచూపువారు ఉండకపోదురుగాక
13 వాని వంశము నిర్మూలము చేయబడును గాక; వచ్చుతరమునందు వారి పేరు మాసిపోవును గాక
14 వాని పితరులదోషము యెహోవా జ్ఞాపములో నుంచుకొనునుగాక; వాని తల్లి పాపము తుడుపు
పెట్టబడకయుండునుగాక
15 ఆయన వారి జ్ఞాపకమును భూమిమీదనుండి కొట్టివేయునట్లు; ఆ పాపములు నిత్యము యెహోవా
సన్నిధిని కనబడుచుండునుగాక
16 ఏలయనగా కృపచూపవలెనన్న మాట మరచి; శ్రమనొందినవానిని దరిద్రుని నలిగిన హృదయము
గలవానిని చంపవలెనని వాడు అతని తరిమెను.
17శపించుట వానికి ప్రీతి గనుక అది వానమీదికి వచ్చియున్నది. దీవెనయందు వానికిష్టములేదు గనుక అది
వానికి దూరమాయెను
18 తాను పైబట్ట వేసికొనునట్లు వాడు శాపము ధరించెను. అది నీళ్లవలె వాని కడుపులో చొచ్చియున్నది
తైలమువలె వాని యెముకలలో చేరియున్నది
19 తాను కప్పుకొను వస్త్రమువలెను, తాను నిత్యము కట్టుకొను నడికట్టువలెను అది వానిని వదలకుండును
గాక.

20 నా విరోధులకు నా ప్రాణమునకు విరోధముగా మాటలాడువారికి ఇదే యెహోవావలన కలుగు
ప్రతికారము
21 యెహోవా ప్రభువా, నీ నామమునుబట్టి నాకు సహాయము చేయుము. నీ కృప ఉత్తమమైనది గనుక నన్ను
విడిపింపుము.
22 నేను దీనదరిద్రుడను నా హృదయము నాలో గుచ్చబడియున్నది
23 సాగిపోయిన నీడవలె నేను క్షీణించియున్నాను. మిడతలను పారదోలునట్లు నన్ను పారదోలుదురు
24 ఉపవాసముచేత నా మోకాళ్లు బలమీనమాయెను. నా శరీరము పుష్టి తగ్గి చిక్కిపోయెను.
25 వారి నిందలకు నేను ఆస్పదుడనైతిని. వారు నన్ను ఊచి తమ తలలు ఊచెదరు
26 యెహోవా నా దేవా, యిది నీ చేత జరిగినదనియు
27 యెహోవావైన నీవే దీని చేసితివనియు వారికి తెలియునట్లు, నాకు సహాయము చేయుము నీ కృపనుబట్టి
నన్ను రక్షింపుము.
28 వారు శపించుచున్నారుగాని నీవు దీవించుదువు. వారు లేచి అవమానము పొందెదరు గాని నీ సేవకుడు
సంతోషించును.
29 నా విరోధులు అవమానము ధరించుకొందురు గాక. తమ సిగ్గునే నిలువుటంగీవలె కప్పుకొందురు గాక
30 నా నోటితో నేను యెహోవాకు కృతజ్ఞతాస్తులు మెండుగా చెల్లించెదను. అనేకుల మధ్యను నేనాయనను
స్తుతించెదను
31 దరిద్రుని ప్రాణమును విమర్శకు లోపరచువారి చేతిలోనుండి అతని రక్షించుటకై, యెహోవా అతని
కుడిప్రక్కను నిలుచుచున్నాడు.

# Psalm 109

1 Hold not thy peace, O God of my praise;

2 For the mouth of the wicked and the mouth of the deceitful are opened against me: they have spoken against me with a lying tongue.

3 They compassed me about also with words of hatred; and fought against me without a cause.

4 For my love they are my adversaries: but I give myself unto prayer.

5 And they have rewarded me evil for good, and hatred for my love.

6 Set thou a wicked man over him: and let Satan stand at his right hand.

7 When he shall be judged, let him be condemned: and let his prayer become sin.

8 Let his days be few; and let another take his office.

9Let his children be fatherless, and his wife a widow.

10Let his children be continually vagabonds, and beg: let them seek their bread also out of their
desolate places.

11Let the extortioner catch all that he hath; and let the strangers spoil his labour.

12Let there be none to extend mercy unto him: neither let there be any to favour his fatherless
children.

13Let his posterity be cut off; and in the generation following let their name be blotted out.

14Let the iniquity of his fathers be remembered with the LORD; and let not the sin of his mother be
blotted out.

15Let them be before the LORD continually, that he may cut off the memory of them from the earth.

16Because that he remembered not to shew mercy, but persecuted the poor and needy man, that he
might even slay the broken in heart.

17As he loved cursing, so let it come unto him: as he delighted not in blessing, so let it be far from
him.

18As he clothed himself with cursing like as with his garment, so let it come into his bowels like
water, and like oil into his bones.

19Let it be unto him as the garment which covereth him, and for a girdle wherewith he is girded
continually.

20Let this be the reward of mine adversaries from the LORD, and of them that speak evil against my
soul.

21But do thou for me, O GOD the Lord, for thy name's sake: because thy mercy is good, deliver thou
me.

22For I am poor and needy, and my heart is wounded within me.

23I am gone like the shadow when it declineth: I am tossed up and down as the locust.

24My knees are weak through fasting; and my flesh faileth of fatness.

25I became also a reproach unto them: when they looked upon me they shaked their heads.

26Help me, O LORD my God: O save me according to thy mercy:

27That they may know that this is thy hand; that thou, LORD, hast done it.

[28]Let them curse, but bless thou: when they arise, let them be ashamed; but let thy servant rejoice.

[29]Let mine adversaries be clothed with shame, and let them cover themselves with their own confusion, as with a mantle.

[30]I will greatly praise the LORD with my mouth; yea, I will praise him among the multitude.

[31]For he shall stand at the right hand of the poor, to save him from those that condemn his soul.